క్లుప్తంగా

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థిని శైలు జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నళిని మంగళవారం తెలిపారు. జనవరి 4 నుంచి 9వరకు బీహార్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. అనంతరం శైలును ప్రిన్సిపాల్ నళిని, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, వనిత, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జ్యోత్స్న, పీఈటీ శ్రీలత, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ మౌనిక అభినందించారు.

తిరుపతి నృత్యోత్సవంలో 'విజయ్' విద్యార్థులు



నిజామాబాద్ రూరల్: తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఇటీవల శ్రీకృష్ణ నటరాజాలయం కల్చరల్ డెవలప్‌మెంట్ అకాడమి వారు నిర్వహించిన భారత్ కల్చరల్ డ్యాన్స్‌లో విజయ్ హైస్కూల్ విద్యార్థినులు జితన్వి, ఈ స్నిగ్ధలు పాల్గొన్నారు. వీరికి ఆ సంస్థ వారు శ్రీకృష్ణ నాట్యమణిబాల పురస్కారాలను అందజేశారు. మంగళవారం విద్యార్థులను స్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ అభినందించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ర్యాలీ



నిజామాబాద్ అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగులు మంగళవారం మహా ర్యాలీ నిర్వహించారు. తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా మంగళవారం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో రాజు, భూపేందర్, విజయ్, ప్రసాద్, గంగామణి, రాజు, జాన్, సత్యపాల్, రవి, కిరణ్, పుష్ప, రాణి, వినోద, స్వప్న పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



సభ్యత్వాలను అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: రూరల్ నియోజకవర్గంలోని విలీన డివిజన్లలో కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సాధారణ, క్రియాశీల సభ్యత్వాలు అత్యధికంగా నమోదు చేసిన మండల నాయకులు, కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో జంగిటి ఆనంద్‌కుమార్, ఆదీశ్ కొర్వ, నాయుడి రాజన్న, సందీప్‌కుమార్, యాదల నరేశ్, చింత శ్రీనివాస్‌రెడ్డి, చిన్న ఒడ్డెన్న, శశాంక్‌రెడ్డి, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నయా జోష్..

- ఘనంగా న్యూఇయర్ వేడుకలు
- అర్ధరాత్రి వరకు యువత జోరు



జిల్లాలో మంగళవారం నూతన సంవత్సర సందడి నెలకొన్నది. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 నూతన సంవత్సరాన్ని స్వాగతించేందుకు చిన్నా, పెద్దా అనే తారతమ్యం లేకుండా ఏర్పాట్లు చేసుకున్నారు. కాలనీల్లో చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. బేకరీలు, మాంసం, మద్యం దుకాణాలు, కుకింగ్ సెంటర్లకు జనం బారులు తీరారు. యువత డీజే సౌండ్ల మధ్య నృత్యాలు చేస్తూ అర్ధరాత్రి వరకు సంబురాలు చేసుకున్నారు. జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రైవేట్ కళాశాలలు, వసతి గృహాలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి పాటలకు నృత్యాలు చేశారు. నగరంలోని కాకతీయ జూనియర్ కళాశాల, ఎస్.ఆర్. జూనియర్‌కళాశాల, ఆల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలలల్లో, సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి.

– సాక్షి నెట్‌వర్క్



కాకతీయ విద్యాసంస్థలో డ్యాన్స్ చేస్తున్న పాఠశాల విద్యార్థులు



బేకరీలో ప్రజల సందడి



సుభాష్‌నగర్‌లోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్‌లో..



నెహ్రూ పార్కులో..



సిరికొండ మండలం సత్యశోధక్ పాఠశాలలో 2025 ఆకారంలో విద్యార్థులు

రోడ్లపై కూరగాయలు అమ్మొద్దు



ఆర్ఆర్‌చౌరస్తాలో షెడ్లలో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు..



నిర్మానుష్యంగా వీక్లీ మార్కెట్

- నగరంలో కూరగాయల వర్తకుల తరలింపు
- రోడ్లమీద నుంచి మార్కెట్‌లోకి
- ట్రాఫిక్ ఫ్రీగా చౌరస్తాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు బల్దియా అధికారులు పూనుకున్నారు. రోడ్లకు ఇరువైపులా కూర్చుని కూరగాయలు అమ్మేవారిని మార్కెట్లలోకి తరలించారు. నగరంలోని వీక్లీమార్కెట్ సమీపంలో డీఎస్ మార్కెట్, పులాంగ్ సమీపంలో రైతు బజార్, సుభాష్‌నగర్ వద్ద రైతు బజార్, ఆర్ఆర్ చౌరస్తా, శివాజీనగర్ సమీపంలో మల్టీప్లెక్స్ వెనుక భాగంలో, నాందేవ్‌వాడలో వార్డు ఆఫీసు సమీపంలో మార్కెట్లు నిర్మించారు.

బల్దియా స్పెషల్ డ్రైవ్

మున్సిపల్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మంగళవారం ఉదయం 5 గంటల నుంచే గ్రామాల నుంచి కూరగాయలు అమ్మేందుకు వచ్చేవారికి సూచనలు చేసి రోడ్లమీద కూర్చోకుండా కట్టడి చేశారు. వారిని సమీపంలోని మార్కెట్‌ల్లోకి తరలించారు. రోడ్ల మీద కూరగాయలు విక్రయించొద్దని నచ్చజెప్పారు.

ట్రాఫిక్ ఫ్రీగా మారిన కూడళ్లు

నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్మేవారితో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. తోపుడు బండ్లమీద అమ్మేవారికి మినహాయింపు ఇచ్చారు. వారు ఒకేచోట ఉండకుండా తిరుగుతూ విక్రయాలు జరపాలని సూచించారు. కూరగాయల దుకాణాలు తొలగించడంతో కూడళ్లు ట్రాఫిక్ ఫ్రీ జోన్లుగా మారాయి. వీక్లీ బజార్, శివాజీ చౌక్, నాందేవ్‌వాడ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా, ఆర్ఆర్‌చౌరస్తాలు రోడ్లు విశాలంగా మారాయి.

పాఠశాల తనిఖీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను డీఈవో అశోక్ మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా బోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కాంప్లెక్స్ హెచ్‌ఎం వాసుదేవరావు, హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



నిజామాబాద్ అర్బన్: జిల్లాకేంద్రంలోని విజయ హాస్పిటల్‌పై నవీపేట మండలం నాగేశ్వర్ గ్రామానికి చెందిన యువకులు కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన లక్ష్మి హాస్పిటల్‌లో చికిత్స కోసం వెళ్లిందని డాక్టర్‌కు బదులు ఆస్పత్రి సిబ్బంది మెడికల్ టెస్టులు చేసుకోవాలని ప్రిస్క్రిప్షన్ రాసిచ్చారని పేర్కొన్నారు. ఆరు టెస్టులు రాసిచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

వసంత లక్ష్మి ఇందూర్‌కే గర్వకారణం



వసంతలక్ష్మిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న యోగా మాస్టర్ వసంత లక్ష్మి ఇందూరుకే గర్వకారణమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ వసంత లక్ష్మిని సన్మానించారు. వసంతలక్ష్మి ఏకధాటిగా 3 గంటల పాటు ఆసనం వేసి కొత్త రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం దక్కించుకోవడం ఇందూరు బిడ్డగా అందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు సుభాష్, రవళి, సుమలత, శివరాజ్, హేమదర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్



నిజామాబాద్ అర్బన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ప్రస్తుతం విస్మరించిందని బీఆర్ఎస్ నాయకుడు బాజిరెడ్డి జగన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్‌పై, బీఆర్ఎస్ నాయకులపై అనవసరమైన విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజల కోసం బీఆర్ఎస్ ఎంతో కృషి చేసిందని అన్నారు. సమావేశంలో నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఇందల్వాయి/ నిజామాబాద్‌రూరల్: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఎనిమిది మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం అందజేశారు. నాయకులు సుధాకర్, కర్నం మోహన్, ఆశీష్, షారుఖ్, సతీశ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఒకటో డివిజన్ పరిధిలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొర్వ రాజేంద్రప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో రాజలింగం, సంతాజి, ఉషన్న, చిన్నబ్బు, నర్సారెడ్డి, నరేందర్, మోహన్, షేక్ షకీల్, దండిగా నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎంకప్ సాఫ్ట్‌బాల్ విజేత నిజామాబాద్



రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన జిల్లా మహిళల జట్టు

నిజామాబాద్‌నాగారం: మెదక్ జిల్లా స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్‌బాల్ (మహిళా విభాగం) పోటీలలో నిజామాబాద్ జిల్లా మహిళ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో సిద్దిపేట జట్టుపై 1–0 తేడాతో విజయం సాధించింది. అలాగే పురుషుల ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుతో నిజామాబాద్ జట్టు తలపడగా 7–6తేడాతో ఓటమి చెంది రన్నరప్‌గా నిలిచినట్లు ముత్తన్న, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. జట్లకు కోచ్ మేనేజర్లుగా గంగా మోహన్, సుజాత, నరేష్, అనికేత్ వ్యవహరించారు. జిల్లా జట్లకు పలువురు అభినందనలు తెలిపారు.

సంక్షిప్తం

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి గానూ 5వ తరగతి నుంచి 9వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టీజీసెట్‌కు ఆన్‌లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయాధికారి మాధవిలత ఒక ప్రకటనలో తెలిపారు. 4 నుంచి 8వ తరగతి వరకు చదువుచున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు అర్హులని ఆమె తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు www.tswreis.ac.in లేదా http://tgcet.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పరీక్ష ఫీజు చెల్లింపు తేదీ పొడిగింపు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ, ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల పరీక్షల ఫీజు చెల్లింపు తేదీని జనవరి 4వరకు పొడిగించినట్లు పరీక్షల నియంత్రణాధికారి అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో జనవరి 8వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు.

ఎల్ఎల్‌బీ పరీక్ష తేదీల మార్పు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఎల్ఎల్‌బీ 5వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష తేదీని విద్యార్థుల వినతి మేరకు మార్పు చేసినట్లు కంట్రోలర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 27న జరగాల్సిన పరీక్షలను జనవరి 20కి మార్చినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు.

సరికొత్త ఆశలతో స్వాగతం పలుకుదాం

నిజామాబాద్‌అర్బన్: కొత్త ఆశలతో, రెట్టించిన ఆత్మ విశ్వాసంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హింసకు, అవినీతికి, అశాంతికి, అక్రమాలకు తావులేని రాష్ట్రం కావాలి అంటూ ఆయన ఆకాంక్షించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: అర్హులైన విద్యార్థులు బ్రిడ్జి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ యాదగిరి మంగళవారం పేర్కొన్నారు. ఐటీఐలో రెండేళ్ల శిక్షణ కోర్సు పూర్తి చేసిన వారు పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు బ్రిడ్జి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 30 వరకు పూర్తి చేసిన దరఖాస్తులను ప్రభుత్వ ఐటీఐలో అందజేయాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ అర్బన్: జిల్లా విద్యాశాఖలో బోధనేతర సిబ్బంది నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా అశ్విన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్‌గౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం వీరు డీఈవోను మర్యాద పూర్వకంగా కలిశారు. డీఈవో నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

నిజామాబాద్ సిటీ: విద్యుత్‌రంగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే యోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ఎ రమేశ్ బాబు, నాయక్‌వాడి శ్రీనివాస్, కటారి రాములు, విఘ్నేశ్, దినేశ్, ఆజాద్, పద్మ, సతీశ్ పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్ రూరల్: రూరల్ ఎంపీడీవోగా రామ్‌నారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు పనిచేసిన సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ పొందడంతో కామారెడ్డి జిల్లా డీఆర్డీవోలో అకౌంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రామ్‌నారాయణ పదోన్నతిపై రూరల్ ఎంపీడీవోగా ఇక్కడికి వచ్చారు. పలువురు అధికారులు, జీపీల కార్యదర్శులు ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గతంలో పనిచేసిన ఎంపీడీవో సుబ్రహ్మణ్యంను ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గొర్రెపాటి మాధవరావుకు ఘన నివాళి

తెయూ(డిచ్‌పల్లి): ప్రముఖ న్యాయవాది, మానవహక్కుల సంఘం నేత గొర్రెపాటి మాధవరావుకు తెయూ పీడీఎస్‌యూ విద్యార్థులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అక్షయ్, రాకేశ్, అన్వేష్, నితిన్, భీమేశ్, తిరుపతి, ఆకాశ్, దినేశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని నాయకుడు సురేశ్ అన్నారు. మంగళవారం కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయిందన్నారు. కేంద్రం కార్పొరేట్ శక్తులకు ఊడిగంచేసే విధంగా వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పద్ధతులోఅనేక చట్టాలు తీసుకొచ్చిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, గుమ్మల గంగాధర్, బి దేవారం, సారా సురేశ్, పుట్టి నాగన్న, బాజన్నగారి బాబన్న, య రాజన్న పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,800	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	72,705		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్ (తెలుగు)-10.40,1.30; శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.30; పుష్ప-2(తెలుగు)-7.00; బేబిజాన్(హిందీ)-10.40
స్క్రీన్-2	బేబిజాన్(హిందీ)-1.00; పుష్ప-2(తెలుగు)-4.00; యుఐ(తెలుగు)-7.40; మాక్స్(తెలుగు)-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.30; పుష్ప-2(తెలుగు)-1.20,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.10,3.15; మాక్స్(తెలుగు)-7.20; ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.30 బరోజ్-3డీ -4.10; పుష్ప-2 (హిందీ)-10.20
స్క్రీన్-3	బేబిజాన్(హిందీ)-11.00,10.40; పుష్ప-2(హిందీ)-2.30,6.35
స్క్రీన్ -4	మాక్స్(తెలుగు)-10.30,10.50; డ్రింకర్ సాయి(తెలుగు)-1.25; శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.35; బేబిజాన్(హిందీ)-7.20
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15; విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మాక్స్(తెలుగు)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



సుభాష్‌నగర్: ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జేఏసీ రాష్ట్ర నాయకులు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. మంగళవారం నగరంలోని పవర్‌హౌస్‌లో నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ దేశవ్యాప్త పిలుపు మేరకు జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు మధ్యాహ్న సమయంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్ గౌడ్, పూదరి గంగాధర్, సురేశ్, గంగారాం నాయక్, తోట రాజశేఖర్, కాశీనాథ్, చంద్రశేఖర్, చెన్నయ్య, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్ గౌడ్, సునీత, మధుమిత, నిజాముద్దీన్, సతీశ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సందర్శన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయం, రక్త నిధి, తలసేమియా కేంద్రాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములు మంగళవారం సందర్శించారు. పని తీరును తెలుసుకొని జిల్లా శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, కార్యవర్గానికి అభినందలు తెలిపి కొన్ని సూచనలు చేశారు. జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బుస్స ఆంజనేయులు, గోక అరుణ్ బాబు, తోట రాజశేఖర్, కరిపె రవీందర్, డాక్టర్ శ్రీశైలం, అబ్బాపూర్ రవీందర్, రాజేశ్వర్, బొద్దుల రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.